Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com | 30 శనివారం నవంబర్ 2024 | సంపుటి :2 | సంచిక: 68 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-






● ఐక్యత మన ఆయుధం..
● పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం

# ఈవీఎంలపై పలు అనుమానాలు

● ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి ● పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
● పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది ● మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
● ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది ● పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
● కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ● సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

2లో

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం

## ఇందిరమ్మ ఇళ్లలో అదనపు గదులకు అనుమతి

## సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

కూలీలు, సాగుభూమిలేని వారికి, పారిశుద్ధ్య కార్మికులను ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎం

ఇళ్ల కేటాయింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి

అదనపు గదులు కోరుకుంటే లబ్ధిదారులకు అవకాశమివ్వాలని సూచన



ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే విషయంలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ఈరోజు సాయంత్రం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేనివారు, పారిశుద్ధ్య కార్మికులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తొలి దశలో సొంత స్థలాలు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయమై గ్రామకార్యదర్శితో పాటు మండలస్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు తగినటువంటి సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. శాఖాపరంగా కూడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దన్నారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గదులు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తి కనబరిస్తే అనుమతించాలన్నారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని గృహ నిర్మాణ శాఖ నియమించుకోవాలని సూచించారు.

# సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో దీక్ష చేయనవారు లేరు

## స్వాతంత్ర్యం పాల్గొన్నంత గొప్ప రాష్ట్ర సాధనలో పాల్గొంటే : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్ధిపేటలో దీక్ష చేయని మనిషే లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్ధిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

# పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట

## తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

## రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

2లో



# కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది

## :ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):

కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.



# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

## సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు

హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు.

2లో



Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం .

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్టాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్గీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది. మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరిం చబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

## పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట

**హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):**

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉంది

ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

### డిసెంబర్ 9న ముహూర్తం!- సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

### ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబర్ 29( తెలంగాణవీణ ):**

ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్‌గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనిని అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతో ఎంతో మందికి కనులవిందుగా మారనుంది. ఇందులో భాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది. ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి), పక్షుల గ్యాలరీ, వివిధ రకాల పూలతో కూడిన ఉద్యానవనం, బటర్‌ఫ్లై పార్కు, పార్కులో అందంగా తీర్చిదిద్దిన పచ్చికబయళ్లను(గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

## శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ

### రొయ్య పొట్టుతో విత్తనం జట్టు

**హైదరాబాద్, నవంబర్ 29( తెలంగాణవీణ ):**

వృథాగా పడేసే రొయ్య పొట్టుకు పలు సేంద్రీయ పదార్థాలను కలిపి విత్తనాలపై పొరలుగా చేసి నాటడం ద్వారా అధిగ దిగుబడితో పాటు చీడపీడల నివారణ, భూసార సంరక్షణతో మొక్కలకు రక్షాకవచంగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ నూనెగింజల పరిశోధన సంస్థ (ఐఐవోఆర్) శాస్త్రవేత్తలు ఆర్డీ ప్రసాద్, కేఎస్‌వీ పూర్ణచంద్రికలు ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి మండలి (ఐకార్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టీఆర్ శర్మ, ఐఐవోఆర్ డైరెక్టర్ ఆర్కే మాథుర్‌లు గురువారం రాజేంద్రనగర్‌లోని ప్రధాన కార్యాలయంలో బయో పాలిమర్‌ను ఆవిష్కరించారు. రొయ్య పొట్టును శుద్ధి చేసి, ద్రవంగా మార్చి దానికి మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా, ఇతర సూక్ష్మ పోషకాలు, జీవ, సేంద్రీయ పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని విత్తనాలకు పొరలుగా చేయించారు. వాటిని వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా, మంచి ఫలితాలు వచ్చాయి. బయో పాలిమర్ ఆధారిత సీడ్ కోడింగ్ విధానానికి బయో పాలిమర్ పేరిట దరఖాస్తు చేసుకోగా, వినూత్న ఆవిష్కరణగా పేటెంట్ లభించింది. బయోపాలిమర్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన శ్రీకర్ బయోటెక్, కోల్‌కతాకు చెందిన ఎదుకా ఆగ్రోటెక్ సంస్థలతో ఐఐవోఆర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు బయోపాలిమర్‌ను ఎకోమెర్ పేరిట శుక్రవారం నుంచి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని శ్రీకర్ బయోటెక్ ఛైర్మన్ శ్రీనివాస రావు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

## ఈవీఎంలపై పలు అనుమానాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 29( తెలంగాణవీణ ):**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

## బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుంది

- బోనస్ తీసుకున్న రైతుల్లో ఆనందం
- రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
- రైతులంటే అందరికీ దానం చేసే జాతి
- వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి
- రైతు పండుగ వేదికలో తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబర్ 29( తెలంగాణవీణ ):**

రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాలని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్-కమిటీ రిపోర్ట్? వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

తెలంగాణ వీణ

తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి

8328209811

# చెరువు అలుగు పూజలు చేసిన ఎం ఎల్ ఏ మరియు కార్య కర్తలు...

**తెలంగాణ వీణ / యాదగిరి గుట్ట:**



యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన మంచినీటి సమస్య త్రాగునీటి సమస్య తీర్చే గుండ్లపల్లి తోపు గాని చెరువు అలుగు పూజలు చేసిన ఆలేరు ఏం ఎల్ ఏ ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు,మరియు పార్టీ వివిధ శాఖల నాయకులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బైక్ ర్యాలీ





**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అదేవిధంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న బైక్ ర్యాలీ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆలేరు సాయిబాబా గుడి సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. . ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వం లోకి వచ్చింది.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది.మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదరైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే..కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు.రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నరు.. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు.చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదనీ రచ్చ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలను ప్రజలు తిరస్కరించారు.తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే.బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది.. చేసేదే చెప్తుందని నిరూపితమైంది శ్రీనివాస్ అన్నారు.భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు సందీప్ శ్రీకాంత్ కిషోర్ అమరేందర్ నరసింహ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం...

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తోటకూర శ్రీకాంత్

**తెలంగాణవీణ, కాప్రా:**

కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సరిపడా అన్నం, కూరలు వడ్డిస్తున్నారని వివరించారు. నాణ్యమైన బియ్యం, కాయగూరలతో విద్యార్థులకు ప్రతిరోజు భోజనం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించినట్లు తెలిపారు. మధ్యాహ్నం భోజన్నానీ తరచూ ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. శుభ్రమైన వాతావరణం లో వంట రూమ్ ను ఉందన్నారు.



# సినీ హీరో అల్లు అర్జున్ పై పోలీసులకు ఫిర్యాదు...

**తెలంగాణవీణ, కాప్రా**

సీని హీరో అల్లు అర్జున్ పై కేసు నమోదు చేయాలని గ్రీన్ పీస్ ఎన్విరాన్మెంట్ ,వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం జహవర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అల్లు అర్జున్ తన అభిమాన సంఘానికి అల్లు అర్జున్ ఆర్మీ అని పేరు పెట్టుకున్నాడని ఆర్మీ అంటే దేశానికి సేవ చేసే ఓ గౌరవప్రదమైన, దేశ భద్రతకు సంబంధించిన అంశమని ఇంత గొప్ప ఆర్మీ అనే పేరును అల్లు అర్జున్ ఆర్మీ అని ఎలా పేరు పెట్టుకుంటాడని గ్రీన్ పీస్ ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు బైరి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ శుక్రవారం జవహర్ నగర్ సీఐ సైదులుకు పిర్యాదు చేశారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానుల పేరును అల్లు అర్జున్ ఆర్మీగా పేరు పెట్టుకున్నారు ఇది అత్యంత అభ్యంతరకరమైనదనీ తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆర్మీ అంటే ఒక జాతీయ సమగ్రత, జాతీయ భద్రత మరియూ సాలిడారిటీ అంశమని కానీ టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ వివిధ వేదికలపై తనకు అల్లు అర్జున్ ఆర్మీ ఉందని ప్రకటించాడని ఇది ఎంత వరకు సమంజసమని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆర్మీ అనేది ఫ్యాన్స్ ఉపయోగించకూడని ప్రతిష్టాత్మకమైన పేరు కాబట్టి టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జవహర్ నగర్ సీఐ సైదులును అభ్యర్థించారు.



# యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

భక్తుల కొంగుబంగారం తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణలో శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. అంతకుముందు దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, వైకుంఠ ద్వారం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, యాదగిరిశుడి జన్మ నక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మెడ్చల్ లో నిర్వహించిన దీక్షా దివాస్ కు ర్యాలీగా తరలివెళ్లిన నేతలు

**తెలంగాణవీణ, కాప్రా**

తెలంగాణ రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్ జిల్లా గండి మైసమ్మ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. పార్టీ జెండా ఊపి పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెళ్లారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్ ,మాజీ కార్పొరేటర్లు , డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



# గోపా ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాల ఆహ్వానం

## పాల్గొననున్న ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నలుమూలల గౌడ కులస్తులు

**హైదరాబాద్, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):**

ఒకటవ తారీకు ఆదివారం రోజున.హైదరాబాద్ సంజీవయ్య పార్కులో లో కార్తీక మాసం సందర్భంగా గోపా (గౌడ్స్ అఫీషియల్ఏప్రొఫెషనల్) ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలను నిర్వ హిస్తున్నామని. గోపా ప్రతి నిధులు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులందరూ.ఈ వన మహోత్సవంలో పాల్గొని ఉల్లాసంగా గడుపుతూ ఒకరి కొకరు,ఐక్యమత్యాన్ని పెంపొందించు కునేందుకు.ఈ కార్యక్రమం,ఎంతో దోహద పడ నుందని అన్నారు.ఈ కార్య క్రమంలో.పురుషులకు మహిళలకు పిల్లలకు. ఆటపాటలు నిర్వహించి బహుమతులు అంద జేయనున్నారు.ఈ వేడుకకు రాష్ట్ర నలు మూలలో ఉన్న ప్రజా ప్రతినిధులతో పాటు.గౌడ కులస్తులందరూ పాల్గొంటారని తెలిపారు,అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను.ప్రత్యేక కమిటి సభ్యులు రాష్ట్రంలోని పలువురు ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు గౌడ నాయకులకు.అంద జేస్తున్నామని,ఆహ్వాన కమిటి సభ్యులు,గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తెలిపారు,ఈ కార్య క్రమానికి రాష్ట్రంలో ప్రతి గౌడ కులస్తులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.



30 శనివారం నవంబర్ 2024

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

హైదరాబాద్



# ఆండాళ్ అమ్మవారి కి ఉంజల్ సేవ

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఊంజల్ సేవ జరిపించారు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవారిని ఊయ్యాల లో ఉంచి సేవించు కున్నా రు ఈ కార్యక్రమం లో ఈ ఓ భాస్కర్ రావు ,భక్తులు పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులైనారు





# అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

## రామయంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత



**తెలంగాణ వీణ,చేగుంట నవంబర్ 29**

అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామయంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత పేర్కొ న్నారు.రామాయంపేటఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో రామయంపేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత ఆధ్వర్యంలో విద్యార్థులకు అడవుల రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ చలికాలంలో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇందుకోసం ప్రజలు సహకరించాలనీ, అడవులను రక్షించుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మన అడవులను కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ మధుబాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


# అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

## రామయంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత

**తెలంగాణ వీణ,చేగుంట నవంబర్ 29**

అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామయంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత పేర్కొన్నారు.రామాయంపేటఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో రామయంపేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత ఆధ్వర్యంలో విద్యార్థులకు అడవుల రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ చలికాలంలో అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇందుకోసం ప్రజలు సహకరించాలనీ, అడవులను రక్షించుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, మన అడవులను కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ మధుబాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ, గర్ల్స్, బాయ్స్, హాస్టల్ లను తనిఖీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎంఈఓ

**తెలంగాణ వీణ, చేగుంట,నవంబర్ 29**

చేగుంట మండలంలోని ఎస్సీ, బీసీ, గర్ల్స్ ,బాయ్స్ హాస్టల్ ను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి స్వరూప, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎంఈఓ నీరజ లు తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం వంటగది, పరిసరాలు పరిశుభ్రత పై సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చదువుకున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సమయానికి భోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక పవిత్రమైన మాసం కార్తీక మాసం..

## మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ లోని శ్రీ దేవి పోచమ్మ శివాలయంలో కార్తీక మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి అభిషేకం, 350 శివలింగాలకు జలాభిషేకం, ఆలయం గర్భగుడి లోని శివలింగానికి అన్నపూజ నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ కార్తీక మాసం చాలా పవిత్రమైనదని, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి, శ్రద్దలతో భక్తులు పూజలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అశోక్,యాదవరావు,వెంకటేష్, మధు, సిద్దార్థ,అర్చకులు శేషాచారి, రమేష్. శోభారాణి,అరవింద్, అపూర్వ, ఆనన్, గాయత్రి,టీంకు గౌడ్ . రామారావు, ఉష,రాజేందర్ పాల్గొన్నారు.



# దామగుండం అటవీ ప్రాంతంలో కార్చిచ్చు!

## భారీగా ఎగిసిపడుతున్న మంటలు

**హైదరాబాద్, నవంబర్ 29( తెలంగాణవీణ ):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొద్ది రోజుల క్రితం నాగర్? కర్నూల్? జిల్లాలోని అమ్రాబాద్? టైగర్? రిజర్వ్?లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు అమ్రాబాద్, దోమలపెంట రేంజ్ పరిధిలోని గ్రామానికి సమీపాన ఉన్న అడవి నుంచి కృష్ణా నదికి సమీపాన ఉన్నటువంటి వజ్రాల మడుగు, తాటి గుండాల్లో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన ఫైర్? సిబ్బంది, సహాయంతో మంటలను అదుపు చేశారు.

# ప్రజా పాలన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్.

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న ఓయూలో నిర్వహించే తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు%ఛ%ప్రజా పాలన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిడాల రవికుమార్, విద్యార్థులు సైదులు, పరశురాం ,శివాజీ, సానియా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.




# కాల భైరవ విగ్రహ ప్రతిష్ఠ

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ మారేడుపల్లి లో ని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం కు కాలభైరవ విగ్రహ దాత సందీప్ తో కలిసి శుక్రవారం విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, సుబ్రహ్మణ్యస్వామి, కాలభైరవుల అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నట్టు శ్రీ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు,స్థానికులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





## దీక్షాదివస్ కార్యక్రమానికి తరలి వెళ్లిన చిల్కానగర్ బీఆర్ఎస్ శ్రేణులు

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

గండి మైసమ్మ ప్రాంతంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చిల్కానగర్ డివిజన్ నుంచి తరలి వెళ్లారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ సీనియర్ నాయకులు వీబీ నర్సిమా, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





## గొరిగే నర్సింహా కురుమకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి

**తెలంగాణ వీణ/నాచారం:**



కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నర్సింహా కురుమ నూతన వాహనం ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కవిడె పోచయ్య. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... “గొరిగే నర్సింహా కురుమ సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయం. వారి సేవలు మరింత విస్తృతమై, భవిష్యత్‌లో వారు ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని ఆశిస్తున్నాము” అని అన్నారు.నర్సింహా కురుమ కి వ్యక్తిగత జీవితంలో, సమాజ సేవలో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిందం భాస్కర్,జోగు సోమయ్య, కెమిడి సత్యనారాయణ, కంది రాము, నరిగే రమేష్, నోముల మల్లేష్, కెమిడి విరేశ్, చిందం రాజు, మేడ బాపురాజు,నిలుగొండ వెంకటేష్ గౌడ్, కడకంచి కిరణ్, కర్రె వెంకటేష్, కుండీ సతీష్, మిరియాల సాయి తదితరులు పాల్గొన్నారు.



## పలు సమస్యలపై జెడ్ సి చౌహాన్ ని కలిసిన బండి రమేష్

**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , శుక్రవారం మూసాపేట్ లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిశారు, ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై మరియు సమస్యలపై ఇరువురు సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు ఉన్న నాలాను వెడల్పు చేసి, రాజీవ్ నగర్, సఫ్దర్ నగర్ తదితర బస్తీలను ముంపు నుండి రక్షించాలని, బాలనగర్ నాలా కు రిటైనింగ్ వాల్ నిర్మించాలని జోనల్ కమిషనర్ కి సూచించారు. బోయిన్పల్లి చెరువును సుందరీకరించాలని, కైతలాపూర్ వద్ద రెయిన్బో విస్టా వరకు రహదారిని వెడల్పు చేయాలని ,హౌసింగ్ బోర్డ్ లోని వన్ సిటీ వద్ద వరద నీటి కాలువ ఏర్పాటు , తొమ్మిదో ఫేసులో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ , రమ్య గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని రమేష్ సూచించారు ,ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు, దీనిపై జోనల్ కమిషనర్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపిన బండి రమేష్ .



## ఎల్ఓసి అందజేసిన బండి రమేష్

**తెలంగాణవీణ – కూకట్పల్లి ...**

కూకట్పల్లి నియోజక వర్గం బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న, వెంకటేష్ రెడ్డి ఆక్సిడెంట్ కావడంతో , నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సోదరుడు అభినాశ్ రెడ్డి , కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా, ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేసుకోవడం జరిగింది, అందుకు గాను రూపాయలు రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది, మంజూరైన ఎల్ఓసి లెటర్ ను, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా, వారి సోదరుడు అభినాష్ రెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరుణ్, లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి ,గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మానవత రాయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి..

### ఓయూ జేఏసీ నాయకులు అలెగ్జాండర్..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను విమర్శించే నైతిక హక్కు మానవతరాయ్ కు లేదని ఓయూ విద్యార్థి నాయకుడు అలెగ్జాండర్ అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై మానవత రాయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గొప్ప మహోన్నతమైన ఆలోచన కలిగిన నాయకుడని అలాంటి వ్యక్తిపై మానవతరాయి వ్యాఖ్యలు చేయడం తగదనీ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదివేలా అనేక గురుకుల ఏర్పాటు చేపించిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కి దక్కుతుందని, ఆనాడు కెసిఆర్ ను ఒప్పించి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు విదేశాలలో చదువుకునేందుకు ఆర్థిక స్తోమత కల్పించిన వ్యక్తి అని అన్నారు. ప్రవీణ్ కుమార్ గురుకుల కార్యదర్శిగా ఉన్న సమయంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటికే 40 మంది విద్యార్థులకు పైగా గురుకుల పాఠశాలలో కలుషితహారం తిని మృతి చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తన రాజకీయ భవిష్యత్తు కోసమే ప్రభుత్వం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు. గురుకుల విద్యార్థులు గురుకుల విద్యార్థులు తల్లిదండ్రుల మానవతరాయ కు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.





## మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...**

డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరిగే “మాలల సింహగర్జన” సభను విజయవంతం చేయాలని శుక్రవారం ఈస్ట్ ఆనంద బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరగూడ మాల సంక్షేమ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంల మాల సింహ గర్జన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాల నాయకులు రావుల అంజయ్య,నీలం సతీష్, ఉపేందర్, గణేష్, మాల సంక్షేమ సంఘం సభ్యులు బాలరాజు,భరత్, గోపీనాథ్, రవి, కుమార్, శ్రీరామ్, మల్లేష్, కృష్ణ, యాదగిరి, భారీ ఎత్తున సంఘం సభ్యులు పాల్గొన్నారు.









# ఓయూలో దీక్షా దివాస్..

## పాల్గొన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్, పలువురు విద్యార్థి నాయకులు..





**తెలంగాణ వీణ/ఓయూ:**

కెసిఆర్ తెలంగాణా రాష్ట్రం కోసం చేపట్టిన దీక్షా 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు అన్నీ విశ్వ విద్యాలయాల్లో దీక్షా దివాస్..సమైక్య రాష్ట్రంలో నిర్లక్షమవుతున్న విద్యావ్యవస్థలో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో మార్పులు తీసుకువచ్చారు..ప్రతి జిల్లాకి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కె దక్కింది..1000 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన చరిత్ర కెసిఆర్ ది..ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో వందలాది మంది విద్యార్థులు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వల్ల ఇబ్బంది పడుతూ సుమారు 43 మంది విద్యార్థులు చనిపోతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రావస్థలో ఉంది..గురుకుల విద్యార్థుల కోసం బి. ఆర్. ఎస్. వి. ఆధ్వర్యంలో సంక్షేమ భవన్ ను ముట్టడిస్తే మమ్మల్ని టాస్క్ ఫోర్స్ పేరుతో అడ్డుకున్నారు..విద్యార్థులకు భాగస్వామ్యం లేని టాస్క్ ఫోర్స్ ను బి. ఆర్. ఎస్. వి. వ్యతిరేకిస్తుంది..రేపటి నుండి డిసెంబర్ 5 వరకు బి. ఆర్. ఎస్. వి. ఆధ్వర్యంలో ప్రతి గురుకుల, సంక్షేమ, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలల వద్ద ధర్నాకు పిలుపు.. సబ్బండ విద్యార్థులకు అండగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి బి. ఆర్. ఎస్ పోరాటం చేస్తుంది..కాంగ్రెస్ ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలపై బి. ఆర్. ఎస్. వి. తరపున నిరంతరం పోరాటం కొనసాగిస్తాం- గెల్లు శ్రీనివాస్ యాదవ్

# సిసి రోడ్ పనులు పరిశీలన కార్పొరేట్ రాజ్యలక్ష్మి

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం వినాయక నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ హెచ్ బి కాలనీలో జరుగుతున్న సిసి రోడ్ పనులను ఏ ఈ సత్యలక్ష్మితో కలిసి కార్పొరేట్ రాజ్యలక్ష్మి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతున్న పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేష్ , కాలనీ అధ్యక్షుడు విజయ్, బిజెపి సభ్యుల జ్యోతిర్మయి, ఏరా తదితరులు పాల్గొన్నారు



# రాబోయే ఎన్నికల్లో అందరికి అవకాశం ఇవ్వాలి .

## టి పి సి సి అధ్యక్షులు మహేష్

**తెలంగాణా వీణా హైద్రాబాద్**

రానున్న సర్పంచ్ ఎన్నికల్లో అందరికి అవకాషాలు ఇవ్వాలని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వివిధ జిల్లాల సర్పంచ్ లకు కాంగ్రెస్ నాయకుల కు సూచించారు.సర్పంచ్ అనేది ప్రతి నాయకుడికి ఎం పి టి సి,జడ్పీ టి సి లకు ఎంతైనా అవసర మ న్నారు .ఈ ఏడు ప్రతి గ్రామంలో సర్పంచ్ లు అత్యధిక మెజా రిటీ సాధించ వలసిన అవస రము ఎంత యినా ఉందన్నారు.గాంధీ భవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ రాష్ట్ర సంఘ టన్ సమావేశానికి ముఖ్య అతిధి హాజరై మా ట్లాడారు. గతంలో కే సి ఆర్ చేసిన లక్ష కోట్ల అప్పుకు వడ్డీలు కడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు నెట్టు కాస్తున్నారని ఆయన కొని యా డా రు.నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకుల నిద్దేశించి ప్రసంగించారు. మాక్లూర్ సోసిటీ అధ్యక్షులు అశోక్ ఓ బి సి సీక్రెటరీ నవీన్.యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రఫిక్. షంషాబాద్ అధ్యక్షులు శేఖర్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్.వివిధ జిల్లాల అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు .




# అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

## పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**అమరావతి, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):**

అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.





# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

## బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా.. 9 మంది మృతి

**గోండియా, నవంబర్ 29 ( తెలంగాణవీణ ):**

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

# మూడు కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**తెలంగాణా వీణ హైదరాబాద్**

మేడ్చల్ నియోజకవర్గం లోని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మేయర్ అమర్ సింగ్ శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 4, 9, 19, 21,26 వార్డులల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ మరియు పలు అభివృద్ధి పనులను చేపట్టారు. హైదరాబాద్ మహానగరం పక్కనే వ్యాపించి ఉన్న పీర్జాదిగూడలో పెద్ద సంఖ్యలో వెలుస్తున్న కాలనీలకు మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రచురింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024








# జో రూట్ ఖాతాలో మరో రికార్డు

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఖాతాలో మరో రికార్డు నమోదైంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి- స్టీవ్ స్మిత్ రికార్డులను అధిగమించాడు. తన టెస్టు కెరీర్‌లో 150వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అయితే కోహ్లి-స్మిత్ ఫ్యాన్స్ మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఎందుకంటే.. ఏ క్రికెటర్ కోరుకోని రికార్డును జో రూట్ అందుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక డకౌట్లు సాధించిన ఫ్యాబ్-4 బ్యాటర్‌గా రూట్ చెత్త రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు విరాట్ కోహ్లి, ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. వీరిద్దరూ డబ్ల్యూటీసీలో ఏడు సార్లు డకౌటయ్యారు. జోరూట్ ఎనిమిది సార్లు డకౌటై ఈ చెత్త రికార్డు అందుకున్నాడు. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించిన తర్వాత జో రూట్ నిలకడగా పరుగులు సాధించలేకపోతున్నాడు. గత అయిదు టెస్టు ఇన్నింగ్స్‌లో 90 పరుగులే చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో నాలుగు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకముందే పెవిలియన్‌కు చేరాడు. అయితే 150వ టెస్టులో డకౌటైన మూడో బ్యాటర్‌గా జో రూట్ మరో కోరుకోని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. స్టీవ్ వా (2002లో పాకిస్థాన్‌పై), రికీ పాంటింగ్ (2010లో ఇంగ్లండ్‌పై) తమ 150వ టెస్టులో గోల్డెన్ డకౌటయ్యారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. హాగ్లీ ఓవల్ వేదికగా న్యూజిలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి పర్యాటక జట్టు ఇంగ్లండ్ 74 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. యువ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (132 బ్యాటింగ్‌బీ 163 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్) అజేయ శతకంతో కదం తొక్కాడు. అతనికి తోడుగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (37బీ 76 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. కివీస్ కంటే ఇంగ్లండ్ 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఒలీ పోప్ (77బీ 98 బంతుల్లో, 8 ఫోర్లు), బెన్ డకెట్ (46బీ 62 బంతుల్లో, 6 ఫోర్లు) రాణించారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 319/8తో ఇవాళ ఆట ఆరంభించిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 91 ఓవర్లకు 348 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (58 నాటౌట్‌బీ 87 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ అర్ధశతకంతో జట్టుకు కీలక పరుగులు అందించాడు. కేన్ విలియమ్సన్ (93బీ 197 బంతుల్లో, 10 ఫోర్లు) టాప్ స్కోరర్. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రిడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో నాలుగు వికెట్లు, అట్కిన్సన్ రెండు వికెట్లు తీశారు.

## సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హార్దిక్ మరోసారి విధ్వంసం

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య విధ్వంసకర బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 29 పరుగుల ఊచకోతను మరువకముందే త్రిపురపై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పర్వేజ్ సుల్తాన్ వేసిన ఓవర్‌లో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో 28 పరుగులు పిండుకున్నాడు. బరోడాను మరోసారి విజయతీరాలకు చేర్చాడు. గ్రూప్-బీలో భాగంగా ఇండోర్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బరోడా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన బరోడా అన్నింట్లోనూ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన త్రిపుర నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 109 పరుగులు చేసింది. కెప్టెన్ మన్‌దీప్ (50బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకం సాధించాడు. అభిమన్యు సింగ్ (3/19) మూడు, కృనాల్ పాండ్య (2/22) రెండు వికెట్లు తీశారు.అనంతరం ఛేదనలో బరోడా 11.2 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. హార్దిక్ పాండ్య (47బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), మితేశ్ పటేల్ (37బీ 24 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. మణిశంకర్, సౌరభ్, పర్వేజ్ తలో వికెట్ తీశారు. అయితే పర్వేజ్ వేసిన 10 ఓవర్‌లో హార్దిక్ శివమెత్తాడు. తొలి బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ బాదాడు. రెండో బంతికి పరుగులేమి చేయని హార్దిక్ ఆ తర్వాతి రెండు బంతుల్ని స్క్వేర్ లెగ్, మిడాఫ్ మీదుగా స్టాండ్స్‌కు తరలించాడు. అనంతరం థర్డ్ మ్యాన్ దిశగా బౌండరీ బాదిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఆఖరి బంతిని మిడాఫ్ మీదుగా మరో సిక్సర్ బాదాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో గుర్జప్‌నీత్ సింగ్ వేసిన ఓవర్‌లో హార్దిక్ విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో ఏకంగా 29 పరుగులు వచ్చాయి. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో ఎడమచేతి వాటం బౌలర్ గుర్జప్‌నీత్ సింగ్‌ను సీఎస్కే రూ.2.2 కోట్లు వెచ్చించి తీసుకుంది.



## మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను తీసుకోవాలనుకున్నాం

ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్

ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రికార్డ్ ధరను దక్కించుకున్న విషయం తెలిసిందే. రూ. 27 కోట్ల భారీ ధరకు అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిషభ్ పంత్‌ను తిరిగి తీసుకునే ప్రయత్నం ఢిల్లీ క్యాపిటల్స్ చేయగా.. లక్నో అమాంతం అతని ధరను పెంచేసింది. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుకడుగు వేయాల్సి వచ్చింది. వాస్తవానికి మెగా వేలంలో తాము తీసుకోవాలనుకుంది రిషభ్ పంత్‌ను కాదని, టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేయాలనుకున్నామని ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ తెలిపారు. కానీ పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో వెనకడుగు వేసామని చెప్పాడు. తమ తొలి ప్రాధాన్యత ఆటగాడు చేజారడంతోనే పంత్ కోసం ప్రయత్నించామని వివరించాడు.ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్ ఆలోచనలు వేర్వేరుగా ఉండటంతోనే అతన్ని వేలంలోకి వదిలేసామని కూడా పార్థ్ జిందాల్ స్పష్టం చేశాడు. 'ఫ్రాంచైజీని నడిపించే విషయంలో రిషభ్ పంత్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ భేదాభిప్రాయాలు వచ్చాయి. అతని నాయకత్వం గురించి మేం (సహ యజమాని కిరణ్ గ్రంధి, జిందాల్) ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌ను రిషభ్ పంత్ మరోలా అర్థం చేసుకున్నాడు. దాంతో భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడు. రిషభ్ పంత్‌ను జట్టులో కొనసాగించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చేశాం. టీమిండియాకు సారథ్యం వహించాలన్నది అతని కోరిక. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన సారథ్య ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. అతన్ని ఆపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించాం. కానీ పంత్ వెళ్లిపోవాలనుకున్నాడు. ఎప్పుడైతే పంత్‌ను రిటైన్ చేసుకోలేదో అప్పుడే అతని కోసం వేలంలో మళ్లీ ప్రయత్నించవద్దని అనుకున్నాం. కానీ అతనితో ఉన్న సత్సంబంధాలతోనే వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించాం. వాస్తవానికి పంత్.. వేలంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడే నేను, కిరణ్ మరో ప్రత్యామ్నాయ ఆటగాడిని టార్గెట్ చేయాలనుకున్నాం. యస్ అయ్యర్‌ను మా ప్రైమరీ టార్గెట్‌గా పెట్టుకున్నాం. కానీ అతన్ని పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. మా ప్రైమరీ టార్గెట్ అయిన శ్రేయస్ మిస్సవ్వడం.. అతని తర్వాతే పంత్ వేలంలోకి రావడం.. రూ. 20.75 కోట్ల వద్దే బిడ్ ఆగిపోవడంతో ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా తీసుకోవాలనుకున్నాం. కానీ లక్నో ధరను భారీగా పెంచేసింది. రూ. 23 కోట్ల వరకైతే పంత్ కోసం పెట్టాలనుకున్నాం.'అని జిందాల్ పార్థ్ చెప్పుకొచ్చాడు.

## టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత ఆటగాళ్లపై కనక వర్షం

### రూ.259 కోట్లు కురిపించిన ఫ్రాంచైజీలు?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చాలా మంది ఆటగాళ్లు భారీగా డబ్బులు సంపాదించారు. పంత్, అయ్యర్‌లు 25 కోట్లకు పైగా రాగా, వెంకటేష్ అయ్యర్ కూడా 20 కోట్ల రూపాయలకు పైగా రాబట్టగలిగాడు. అయితే, టి20 ప్రపంచకప్ గెలిచిన ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఎంత డబ్బు తీసుకుంటున్నారో తెలుసా? టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌ను ఛాంపి యన్‌గా నిలిపిన ఆటగాళ్లు ఐపీఎల్ 2025లో మొత్తం రూ.259 కోట్లు సంపాదించబోతున్నారు. %ఖూా% 2025లో ఆ 15 మంది ఆటగాళ్ల మొత్తం జీతం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం?టీ20 ప్రపంచ కప్ విజేత జట్టులో రిషబ్ పంత్ కూడా ఉన్నాడు. ఈ ఆటగాడిని లక్నో సూపర్ జెయింట్స్ 27 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మొత్తానికి అమ్ముడుపోయిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. పంత్ తర్వాత విరాట్ కోహ్లి రూ.21 కోట్లు అందుకోబోతున్నాడు. విరాట్ కోహ్లిని %=జదీ% అట్టిపెట్టుకుంది. విరాట్ కోహ్లి ఈ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కూడా సారథ్యం వహించవచ్చు. మరి బౌలర్లకు ఎంత డబ్బు అందుతుందో తెలుసా? ప్రతి ఒక్కరూ తమ కష్టానికి తగిన ఫలాన్ని పొందారు. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన బౌలర్లు ఐపీఎల్‌లో కూడా భారీ మొత్తంలో డబ్బు సంపాదిస్తారు. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు రూ.18 కోట్లు, జడేజాలకు రూ.18 కోట్లు లభించనున్నాయి. మహ్మద్ సిరాజ్ రూ.12.25 కోట్లు అందుకోనున్నారు. బ్యాట్స్‌మెన్స్ గురించి మాట్లాడితే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.18 కోట్లు అందుకోబోతున్నారు. అక్షర్ పటేల్‌కు రూ.16.50 కోట్లు, సూర్యకుమార్ యాదవ్‌కు రూ.16.35 కోట్లు. కుల్దీప్ యాదవ్‌కు రూ.13.25 కోట్లు. శివమ్ దూబే 12 కోట్లు అందుకోబోతున్నాడు. కాగా, టీ20 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మకు రూ.16.30 కోట్లు అందనున్నాయి. ఈ విధంగా ఈ మొత్తం రూ.259 కోట్లు అవుతుంది. టీ20 ప్రపంచకప్ గెలవడం వల్ల జట్టులోని ప్రతి ఆటగాడు లాభపడ్డాడనేది స్పష్టంగా తెలుస్తోంది. %ఖూా%లో, ఈ ఆటగాళ్లందరూ తమ తమ జట్లను గెలిపించడానికి ప్రయత్నిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.






# అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరు కానున్నట్లు సమాచారం.



# బిజీగా మారిన త్రిష సినీమాల మీద సినీమాలు



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగల్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్.ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.

# వరుణ్‌తో కలిసి స్టెప్పులేసిన సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్.. హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో సామ్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ నటుడు వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా చిత్రబృందం సిటాడెల్ సక్సెస్ పార్టీని గత రాత్రి ముంబైలో ఘనంగా నిర్వహించింది. ఈ పార్టీలో సామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వరుణ్ ధావన్ నటిస్తున్న 'బేబీ జాన్' చిత్రం నుంచి ఇటీవలే విడుదలైన 'నైన్ మాటక్క' అనే పాటకు సామ్ కాలు కదిపింది. వరుణ్‌తో కలిసి ఎంతో ఉత్సాహంగా స్టెప్పులేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇక అదే సమయంలో సక్సెస్ పార్టీకి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా సమంత ఇన్‌స్టా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written